నవభూమి

www.navabhoomi.in

5 | హైదరాబాద్

శుక్రవారం

05 । సెప్టెంబర్ । 2025


## ఎబిసి భవన నిర్మాణానికి శంకుస్థాపన

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 4:-** మిర్యాలగూడ పట్టణంలో నర్సింగ్ కాలేజ్ మంజూరు చేశామని కలెక్టర్ చెప్పడం హర్షనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ శివారులో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ కు ఎమ్మెల్యే బిఎల్ఆర్, కె.శంకర్ నాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్,మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో కోతుల బెరదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పట్టణంలో వీధి కుక్కల వలన కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని నియంత్రించేందుకు ఏబీసీ సెంటర్ ప్రారంభిస్తున్నట్టు, ఇందుకు రెండేక్రాల్లో నిర్మాణానికి కలెక్టర్ రూ. 30లక్షలు, మున్సిపాలిటీ రూ. 30లక్షలు తెలిపారు. యూరియా సక్రమంగా అందించేలా కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని అందరికి అందేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామాల్లో కుక్కలపై దృష్టి సారించాలని నియంత్రించాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. కుక్కల కాటుకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పిఇటి, పిహెచ్సి ఎఆర్వి వాక్సిన్ అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ త్రిపాఠీ అన్నారు. కుక్కల సంతానం భారీగా పెరుగుతుందని అందుకే నియంత్రణ అవసరమన్నారు. ఎబిసి ని స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుందని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవీ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎహెచ్ డాక్టర్ జె.వెంకట్ రెడ్డి, శంకర్ రావు, ఎంపీడిఓ ఎం. శేషగిరిశర్మ, మున్సిపల్ డిఇఇ వెంకన్న, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## నేర నియంత్రణ, శోధనకు జిల్లాలో 2,300 సీసీ కెమెరాలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 4:-** ముందు జాగ్రత్తగా, నేరపరిశోధనకు గాను నల్లగొండ జిల్లాలో సుమారు 2,300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గురువారం స్థానిక టూ టౌన్ పోలీసుస్టేషన్ లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్నిజాతీయ, రాష్ట్ర రహదారులు, మున్సిపాలిటీలు, ముఖ్య పట్టణాలు, మండల కేంద్రాల జనసంచారం లేని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. మిర్యాలగూడ పట్టణంలో 90 సీసి కెమెరాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల, పెద్దవుర, పంతంగి టోల్ ప్లాజా లోని సీసీ కెమెరాలను జిల్లా కంట్రోల్ కేంద్రానికి, హైదరాబాద్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. సీసీ కెమెరాలు ఉండటం వల్ల నేరాలు తగ్గ ముఖం పట్టాయని, నేరాలు చోటు చేసుకున్న సునాయాసంగా చెధించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ వ్యాపార సంస్థలు, పెద్ద భవనాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదన్నారు. అయన వెంట స్థానిక డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, ఎస్ఐలు బి.రాంబాబు, అమ్రిన్, ఏఎస్ఐ చంద్రయ్య లున్నారు.

## క్షయ వ్యాధి అవగాహనపై టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 04 నవభూమి:** ఎల్లారెడ్డిపేట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. సారియా అంజూమ్ ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ఎల్లారెడ్డిపేట ఉప ఆరోగ్యకేంద్రలో నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి.బి సూపర్వైసర్ మహిపాల్ మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువ గా ఉన్నాయని, క్షయ లక్షణాలు ..రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం ..వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 146 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 18 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 15 మంది సింటమేటిక్ వాళ్ళని %శ-ఝఎ% కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. సారియా అంజూమ్ గారు , టి. బి. సూపర్వైజర్, మహిపాల్ ప్రసన్న, ఏఎన్ఎంలు భూలక్ష్మి, అమృత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్ గంజ్ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి



**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):** వనపర్తి పట్టణంలోని శంకర్ గంజ్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతిష్టించిన గణ పతిని గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.నవరాత్రుల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించి ప్రతిష్టించిన వినాయకుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, ఎస్ఎల్ ఎన్ రమేష్, ఆలయ నిర్వహకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గణపతిని దర్శించుకున్న పెబ్బేరు ఎస్సై

**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గణపతిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, ఎసై శ్రీనివాస్ గౌడ్, పోలీస్ సిబ్బంది, పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్రంలో యూరియా కొరతకు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణం

- ఎరువుల కోసం రైతుల పడరాని పాట్లు
- తక్షణమే యూరియా కొరత తీర్చాలి
- పడిగాపులు కాస్తున్న రైతులతో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 4:-** రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాలగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది, ఇప్పటి వరకు ఎంత వచ్చింది. ఇంకా ఎంత రావాల్సిందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసర యూరియా తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్రం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి నాట్లు వేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్న ఒక్కసారి కూడా చల్లలేదన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్ళు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని కొందరు అనారోగ్యాల పాలై స్పృహ తప్పి పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటి నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

## గణనాథుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి

- సిసి కెమెరాలు నిఘా నిఘాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- వినాయక నిమజ్జనం పండుగ వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలి
- పోలీసు అధికారులు సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు



**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):**వనపర్తి జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయక నిమజ్జనాలు భక్తిప్రపత్తులతో పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యలకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.గణేశ్ నవరాత్రులు ముగించుకొని వనపర్తి జిల్లాలో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గురువారం రోజు వనపర్తి పట్టణం నల్లచెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను జిల్లా ఎస్పీ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జన సమయంలో పోలీసు వారి సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వశాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్రలో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీలపై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్ల చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### వనపర్తి హెల్త్ యాప్‌ను రోగులతో పాటు

## వైద్యులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలి

- కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ
- ప్రతి ఒక్కరి వివరాలు సరిగ్గా నమోదు చేయాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):**జిల్లాలోని మధుమేహం, క్షయ వ్యాధిగ్రస్తుల విస్తృత ప్రయోజనార్థం రూపొందించిన వనపర్తి హెల్త్ యాప్ ను రోగులతో పాటు వైద్యులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టర్ వనపర్తి మండలం కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదు అయి ఉన్న మధుమేహం, క్షయ వ్యాధి గ్రస్తుల వివరాలు వనపర్తి హెల్త్ యాప్ లో తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరి వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, వారి మొబైల్ నెంబరు, వివరాలు సరిగ్గా ఉన్నాయా లేవా అనేది ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి తిరిగి తనిఖీ చేయించాలని ఆదేశించారు. అన్ని వివరాలు సరిగ్గా ఉండాలని, మధ్యలో వారు తీసుకున్న వైద్య చికిత్స వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ యాప్ లో లెప్రసి వ్యాధిగ్రస్తుల వివరాలు, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తుల వివరాలు సైతం అప్లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాప్ లో అప్లోడ్ చేసిన ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ గుర్తింపు కార్డు ఉండే విధంగా వివరాలు నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనపర్తి హెల్త్ యాప్ లో ఇదే విధమైన వివరాలు నమోదు చేసేవిధంగా చూడాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు.అనంతరం పి.హెచ్.సి లో వైద్యం పొందుతున్న బాలింతలతో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలు ఎలా వున్నాయి ఇక్కడ? కనీస మౌలిక సదుపాయాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి. లో మంచి వైద్య సేవలు ఉన్నాయని ఇబ్బందులు లేవని రోగులు సమాధానం ఇచ్చారు. ఆసుపత్రికి అవసరమైన మరమ్మతులు ఏమైనా ఉంటే ప్రతిపాదనలు ఇవ్వాలని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వైద్య అధికారిని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎ.శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, వనపర్తి మండల తహసిల్దార్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణం లోని స్థానిక శ్రీనివాస నగర్ కు చెందిన కుషన్ పల్లి నవీన్ బుధవారం వ్యక్తి గత కారణలవలన తన ఇంటిలో ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడు.నవీన్ స్థానిక తవక్కల్ పాఠశాలలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. విషయం తెలుసుకున్న తవక్కల్ విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నవీన్ మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని, తమ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న నవీన్ కుమారుడు ప్రియాంష్ కు తమ పాఠశాలలో 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తానని అవసరమైతే భవిష్యత్తులో ఉన్నత విద్యకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నవీన్ కుటుంబానికి భరోసా కల్పించారు.



## సివిల్ సప్లై నిబంధనల ప్రకారం రైస్ మిల్లు ఏర్పాటు చేయాలి





**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):** ఘణపురం మండలంలో ఎస్వీఎస్ ఇండస్ట్రీస్ కొత్త రైస్ మిల్లును ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేసుకోగా గురువారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ మిల్లుకు సంబంధించిన అనుమతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిబంధనల ప్రకారం మిల్లును ఏర్పాటు చేయాలని యజమానికి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అనంతరం వనపర్తి మండలంలో ఉన్న ఆంజనేయ ట్రేడర్స్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రైస్ మిల్ లో ఉన్న నిల్వ దాన్యాన్ని పరిశీలించారు . ధాన్యంలో కొనుగోలు నిలువలకు సంబంధించిన అధికరణం క్షుణంగా పరిశీలించి ధ్యానం విలువల లభ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో కూడా రైతులను కొనుగోలు విషయంలో మోసగించద్దని అన్నారు.జిల్లాలో ఉన్న మిల్లులో నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. రెవెన్యూ కలెక్టర్ ఖీమ్యా నాయక్, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథం సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్‌పీహెచ్‌ఎస్ కంబాలపల్లిలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**మహబూబాబాద్ సెప్టెంబర్ 4, నవభూమి ప్రతినిధి:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబాలపల్లిలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజ అధ్యక్షత వహించారు.గ్రామస్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గిరిజ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా పాటించే ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పవిత్ర వృత్తిలో నిరంతరం సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు సన్మానం చేయడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన దేశవ్యాప్తంగా ఉన్న గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ సహాయం శ్రీధర్ రెడ్డి, ఉప్పలయ్య, సోహన్ బి, శ్రీనివాసరావు, తిరుపతి, శివరాణి, సతీష్ కుమార్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, సజ్జనం వెంకటేశ్వర్లు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. తల్లిదండ్రుల్లో చిరంజీవి, అంజిరెడ్డి, వెంకటేష్, రవీందర్ రెడ్డి, గోరె జానీ, మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో ఉపాధ్యాయులపై అభినందనలు తెలుపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య

**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):** ఉపాధ్యాయ హోదా నుండి రాష్ట్రపతి స్థాయికి చేరిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.కృష్ణయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి. రజని ఆదేశాలనుసారం గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రతిభ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. ఈ చట్ట ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుంది. అని తెలియజేశారు. అదేవిధంగా ఫోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 04 నవభూమి:** ఎల్లారెడ్డిపేట ఎల్లారెడ్డిపేట మండలం నారాయణ పూర్, రాగట్లపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్, రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ మీద తయారుచేయాలని నిర్వాహకులకు సూచించారు. డ్రైనేజీ, నీటి సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. రాగట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు రిజిస్టర్ల పరిశీలించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో నిత్యం అన్ని పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని, అభ్యాసన సామర్థ్యాల ఆధారంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో యూరియా కొరత లేదు - రైతులకు ప్రస్తుత అవసరాల మేరకు ఇవ్వండి



**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అందుబాటులో ఉందని, రైతులు అనవసర అనుమానంతో పంటకు రెండవసారి వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవాలి అనుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు.గురువారం వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు. రికార్డుల ప్రకారం, వాస్తవిక యూరియా నిల్వలను పరిశీలించారు. పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు సకాలంలో యూరియా కొరకు డి.డి.లు కట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడే రైతులతో మాట్లాడారు. ఇంకా ఒక లోడ్ యూరియా తెప్పిస్తే ఈ ప్రాంతంలో అందరికీ సరిపోతుందని రైతులు కలెక్టర్ కు సూచించారు. స్పందించిన కలెక్టర్ వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా వచ్చిందని, పాత నిల్వలు సైతం ఉన్నాయన్నారు. కేవలం మళ్ళీ యూరియా దొరుకుతుందో లేదో అనే భద్యాందోళనతో కొంతమంది రైతులు ప్రస్తుత అవసరానికి మించి కొనడం వల్ల ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. మలి దఫా వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవడం సరి కాదన్నారు. యూరియా నిరంతరం వస్తూనే ఉంటుంది. కాబట్టి రైతుకు అనవసర ఆందోళన పడి ఉదయాన్నే లైన్లో వేచి ఉండాల్సిన పని లేదన్నారు. జిల్లాలో గత సంవత్సరం ఇంతకన్నా తక్కువ యూరియా ఉండిందని కానీ ఎక్కడ సమస్య తలెత్తలేదన్నారు. ఇప్పుడు ఎక్కువ యూరియా అందుబాటులో ఉన్నప్పటికీనీ సమస్యలు రావడం ఏమిటని అన్నారు. ఇప్పుడు ఎంత అవసరమో అంత మాత్రమే తీసుకెళ్లాలని తర్వాత మళ్ళీ తీసుకోవచ్చని రైతులకు భరోసా కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, వనపర్తి తహసీల్దార్ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, పి. ఎ సి.ఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# శిలను చెక్కే ఉలి,,!!

## శిలను శిల్పంగా చెక్కేశిల్పి..డి.కృష్ణయ్య



**మీపనగండ్ల సెప్టెంబర్ 5 నవభూమి:** మట్టిలోని మాణిక్యాన్ని తొలిచే ఉలి.అజ్ఞాన తిమిరానికి, విజ్ఞాన కాంతులిచ్చే క్రాంతి.విద్యాసుగంధాల్నీ వెదజల్లే సోయగం..! భక్తులకునిలయం గుడి,చదువుకు జ్ఞాన మందిరం బడి..!!. ఉపాధ్యాయుని పాదస్పర్శతో పావనమవుతుంది తరగతిగది..సుద్ధముక్కలతో సప్తస్వరాలు పలికించే లయకారుడి జయగీతం.నల్లబల్లపై ఓలాలాడించి..దేశ శీలనిర్మాణం మలిచే శిల్పివి.తరగనివిజ్ఞాన గనివి,నిష్కల్మష వారధివి.గగణతలంలో మెరిసే మెరుపువు..!!!కొవ్వొత్తిలా కాలుతూ..అవనికి వెలుగునిస్తూ, సమిధలవుతున్న కర్మశాలివీ.కాగుతున్న కొలిమిలో కరుగుతున్న పసిడివి..!!!!నెలజీతం కోసంకాదు నీబతుకు,నలుగుతున్న వెతలకు పాశుపతాస్త్రానివీ.ఎగసిపడుతున్న అలలకు ఎదురొడ్డే నావవి..!!!!! పాతాళగంగను పైకి తెచ్చింది భగీరథుడైతే..అంధకారంలో మగ్గుతున్న అజ్ఞానులను మేల్కొపే అక్షర తపస్వివి..మమతల సమతల మానసీయతనుపంచే ఉపాధ్యాయుడా..?!ప్రణామములు నీకివే ముకుళిత హస్తాలతో..!!!!!

డి.కృష్ణయ్య(హిమబిందు).వీపనగండ్ల.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్



**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:**కాటారం గ్రామ పంచాయతీ లోని అక్కపాక వాడలో దుంపల పద్మ ఇంటి ముందు బోరు మోటర్,స్టాటర్ చెడి పోవడంతో కాలనీ వాసులు మాజీ ఎంపిటిసి సభ్యుడు తోట జనార్దన్ కు విషయం తెలియ జేయడంతో వెంటనే స్పందించి నూతన బోరు మోటర్,స్టార్టర్ డబ్బాను ఇప్పించాడు.కొత్త మోటర్ మరియు స్టార్టర్ డబ్బాను ఇప్పించిన మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ కు ఆ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ తో పాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని చిదినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల దంతలపల్లి నేతకాని కాలనీలో గత కొద్ది రోజులు గా విద్యుత్ సమస్య ఉండడంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నేతకాని విద్యార్థి సంఘం హైదరాబాద్ ఇంచార్జి బీరెల్లి రజినీ కుమార్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ ఏఈ గారితో మాట్లాడి నేతకాని కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ కిరణ్,లైన్ మెన్ వడ్డేపల్లి చంద్రమౌళి,నేతకాని కాలనీ యువకులు కాయిరీ రాజశేఖర్,శ్రీకాంత్,రవిశంకర్,రజినీకాంత్, కరుణాకర్,సోషల్ మీడియా ఇంచార్జి తోటపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వివేకానంద పాఠశాలలో

# ముందస్తుగా డా.సర్వేపల్లి జయంతి వేడుకలు



**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో గురువారం రోజున ముందస్తుగా డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. జిల్లా విద్యాధికారిగా వంశీ, మండల విద్యాధికారిగా జెనిలియా, కరస్పాండెంట్గా సాత్విక్,ప్రిన్సిపల్ గా విష్ణు లు చాలా అద్భుతంగా వ్యవహరించారు.1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు బోధించిన వారిలో మొదటి బహుమతి సుశాంత్ ,రెండవ బహుమతి కట్ల మౌన లు,6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు మొదటి బహుమతి సాత్విక్ నాయక్, రెండవ బహుమతి జోడీ శ్రీవిద్య లకు అంద జేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వలస వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ గారు దేశానికి అందించిన సేవలను



కొనియాడారు.డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఉపాధ్యాయునిగా,వైస్ చాన్సలర్ గా,ఉప రాష్ట్రపతిగా అనేక ఉన్నత పదవులు అలంకరించిన భారత జ్యోతి ముద్దు బిడ్డగా కొనియాడుతూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసు కోవాలని పేర్కొన్నాడు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వలస వందన మాట్లాడుతూ ఈ స్వయం పాలన దినోత్సవంలో విద్యార్థులు పాల్గొనడం ఆనంద దాయకనని, ఉపాధ్యాయ వృత్తి అనేది మార్గదర్శకంగా నిలుస్తుందని,తల్లి తండ్రి తర్వాత విద్యార్థి జీవితానికి వెలుగు నింపింది ఉపాధ్యాయుడే అని,ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి,పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు.

## ఎన్ఐఆర్ఎఫ్లో

# విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు

**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 4:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ముఖి గ్రామంలో గల విజ్ఞాన్ యూనివర్సిటీకి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ(ఎంహెచ్ఆర్డీ) గురువారం విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ (ఫ్రేమ్వర్క్) ర్యాంకులలో జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు 70వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా 80వ ర్యాంకు సాధించినట్లు తెలియజేశారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్కమ్స్, ఔట్రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞాన్కు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్సిటీ



విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సమాజంలోని అన్ని రంగాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం వల్లే జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించామన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈ ర్యాంకును సాధించడానికి ముఖ్య కారణం వర్సిటీ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్, స్టూడెంట్స్నేనని పేర్కొన్నారు. యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించడానికి దేశంలోని ప్రముఖ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సంస్థలతో అవగాహన ఒప్పందాలను కూడా ఏర్పరుచుకున్నామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.

## గురువారం కూరగాయల మార్కెట్ సంతకు వచ్చే మహిళలకు

# టాయిలెట్స్ లేక ఇబ్బందులు

◆ బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ

**చిన్నంబావి సెప్టెంబర్ 4 నవభూమి:** చిన్నంబావి మండల కేంద్రంలోని విలేకరుల సమావేశం నిర్వహించిన బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ చిన్నంబావిని పంచాయతీ కూడా కాని దాన్ని మండలం చేశారు. తరువాత చూడటం మరిచారు. చిన్నంబావిలో కనీస సౌకర్యాల కల్పనకై ప్రభుత్వం దృష్టి సారించాలి అనీ సందర్భంగా అన్నారు. చిన్నంబావి మండలం ఏర్పడి తొమ్మిదేళ్లు కావస్తున్నా కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని ఇకనైనా మంత్రి జూపల్లి కృష్ణారావు గారు ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. చిన్నంబావి మండల కేంద్రంలో పర్యటించిన ఆయన అద్దె భవనంలో నడుస్తున్న తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ గారితో మండల సమస్యలపై మాట్లాడిన అనంతరం సంత కూరగాయల మార్కెట్ జరిగే ప్రాంతాన్ని, అక్కడి వసతులను పరిశీలించి వ్యాపారులు, ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీసం పంచాయతీ కూడా కాని చిన్నంబావిని మండలం చేశారు. కానీ మౌలిక వసతులు



కల్పించడంలో మాత్రం మర్చిపోయారన్నారు. మండల కార్యాలయాలు అన్నీ ఇప్పుడు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని,ఇంటిగ్రేటెడ్ మండల అధికారుల భవనాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఇక్కడ దేవాదాయ భూములను ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీన్ని నిర్మూలించడంతో పాటు దేవాదాయ భూముల సర్వే చేసి తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇక్కడ వేసవి వేస్తే ఓ అధికార పార్టీ నాయకుడు నల్ల మట్టి అక్రమ దందా చేయడమే గాక రైతులను అడ్డుపెట్టుకొని సింపతి సాధిస్తున్నాడని, ఆ నాయకుడి అక్రమ దందాను అరికట్టాలని మైనింగ్, పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలో వెంటనే ప్రభుత్వ జూనియర్



కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని కోరారు. ఇక్కడ మూడేళ్ల కిందట సంత ఏర్పాటు చేశారని, మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు సంతకు వస్తుంటారని కానీ ఇక్కడ తాగునీరు మరియు టాయిలెట్స్ లేకపోవడంతో వ్యాపారులతో పాటు ఇక్కడికి వచ్చే ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మంత్రి జూపల్లి కృష్ణారావు గారు మరియు జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, నాగరాజు, యశ్వంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా విద్యా సామాగ్రిని పంపిణీ చేసిన17వ బెటాలియన్

**సిరిసిల్ల సెప్టెంబర్ 4 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్ లో గల లి17వ పోలీస్ బెటాలియన్ కు చెందిన 'ఎ' కంపెనీ సిబ్బంది, అధికారులు (ఆర్.సి. కోర్స్) అన్యువల్ రిఫ్రెష్ కోర్స్లి లో భాగంగా గురువారం రోజున సర్దాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ఏం. ఐ. సురేష్ సూచనల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, ప్లేట్స్ యూనిఫాం టై, బెల్ట్ మరియు షూస్, ఇతర స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 'ఎ' కంపెనీ %=ూ×% కె.తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెటాలియన్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు అండగా ఉంటామని ఈ గ్రామాభివృద్ధికి కూడా తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు అలాగే ఈ గ్రామానికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతు సహాయం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ చెందిన లి'ఎ' కంపెనీ సిబ్బంది మరియు అధికారులులి పాల్గొన్నారు.



# వనపర్తి పట్టణం 33వ వార్డులో గణేశ పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు







**వనపర్తి, సెప్టెంబర్ 04(నవభూమి ప్రతినిధి):** వనపర్తి పట్టణం 33వ వార్డు వల్లభ నగర్ లో గణేష్ మంటప నిర్వాహకులు మరియు బీజేపీ నాయకులు గట్టు స్వామి ఆహ్వానం మేరకు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ మన సనాతన ధర్మం, మన సంప్రదాయం మన పిల్లలకు వారసత్వంగా అందించే కార్యక్రమంలో భాగంగా పాశ్చాత్యనాగరికతలో కొట్టుకుని పోకుండా మన విశ్వాసాలను సంప్రదాయాలను కాపాడుకుంటూ ఊరు ఊరు వాడ వాడ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి నిర్వహిస్తున్న గణేశ చతుర్థి హిందువులలో ఐక్యతకు మారుపేరుగా నిలుస్తుందని ఎంత ఆస్తులు అంతస్తులు ఉన్నా జీవితంలో తృప్తి చాలా ముఖ్యమని అది కేవలం భక్తి ద్వారా మాత్రమే లభిస్తుందని తెలియజేస్తూ నిమజ్జనంలో డీజే ల సంస్కృతిలి స్వస్తి చెప్పి సనాతన ధర్మం పద్ధతిలో కోలాటాలు భజనలు దేశభక్తి గేయాలతో హైందవ సంస్కృతి ప్రతిబింబించేలా నిమజ్జనం నిర్వహించాలని నిర్వాహకులను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సభ్య రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, పెద్దమందడి మండల అధ్యక్షులు ముప్పూరు చెన్నయ్య, నాయకులు వెంకటేష్, నిర్వాహకులు గట్టు స్వామి, బీసీ సాగర్, కూరగాయల రవి, వెంకటేష్ యాదవ్, రవి, రమేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు





**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గురువారం రోజున తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, ప్రజలందరూ శుక సంతోషాలతో అష్ట ఐశ్వర్యాల తో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్న ప్రసాద వితరణ చేసారు.విఘ్న వినాయకుని ఆశీస్సులతో సమాజానికి మరింత సేవ చేసే అవకాశం కలిగించాలని కోరుకున్నట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి:** పర్యావరణ పరి రక్షణకు సమాజంలో ప్రతి ఒక్కరు పాటు పడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం ప్రొహిబిషన్ ఎక్సైజ్శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం బతుకమ్మ కుంటలో చేపట్టగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్తో కలిసి కలెక్టర్ మొక్కలునాటారు.ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాకుండా రక్షణ బాధ్యతను కూడా తీసుకో వాలన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ ఒకమొక్కను నాటాలని అది కుటుంబంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించే బాధ్యతను మనమే తీసుకోవా లన్నారు.ప్రతిఒక్కరూ పర్యావరణ హితంతో పచ్చదనం పెంచుతూ పరిశుభ్రత పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
శుక్రవారం
05 । సెప్టెంబర్ । 2025


# సమస్యల పరిష్కారం కొరకు అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గురువారం రోజున సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్ అభివృద్ధి కోసం 500 కోట్ల నిధులు కేటాయించి మినీ స్టేడియం,డిజిటల్ లైబ్రరీ,వంద పడకల ఆసుపత్రి,ఎడ్యుకేషనల్ హబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం,వ్యాపార పరిశ్రమలను ఏర్పాటు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి గారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపాడు.అలాగే కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో మేడిపల్లిలో అనుమతి లేకుండా నిర్మించిన కమర్షియల్ బిల్డింగు,సబ్ డివిజన్ కేంద్రంలో ధనార్జనే ధ్యేయంగా ప్రజాధనాన్ని వృధా చేస్తూ ఈ మధ్యకాలంలో వేసిన నాసిరకం రోడ్లపై సమగ్ర విచారణ జరిపి కాంట్రాక్టర్ల లైసెన్సులు రద్దు చేయుటకై మరియు ప్రభుత్వ భూముల్లో అక్రమ ఇల్లు నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసు కొని నిర్మాణంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూముల పై స్టేటస్ కో రిలీజ్ చేసి ప్రభుత్వ ఆస్తులను కాపాడే విధంగా నిర్లక్ష్య వైఖరిని వ్యవహరిస్తున్న అధికారుల పైన తక్షణమే చర్యలు తీసుకొని కాటారం సబ్ డివిజన్ లోని సమస్యల్ని పరిష్కరించి ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు న్యాయం చేయాలని విన్నవించినట్లు తెలియ జేశాడు.



# విఘ్నేశ్వరుని సన్నిధిలో విద్యార్థులకు సరస్వతి పూజలు



**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపాన గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు దగ్గర ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గురువారం రోజున వినాయకునికి మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చనల మధ్య విద్యార్థులకు సరస్వతి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు పూజారి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా తొమ్మిదవ రోజు సాయంత్రం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని గణపతి మండపం వద్ద రకరకాల దీపాలతో వివిధ రకాల రూపాలతో దీపోత్సవం చేశారు.రంగురంగుల ముగ్గులు వేసి,ముగ్గుల్లో దీపాలు వెలిగించి అందంగా అలంకరణ చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,విద్యార్థులు,చిన్న పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూరు అధ్యక్షులు యల్ఎన్ కారుపోతుల వేణు



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 04:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ అధ్యక్షతన,లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూరు అధ్యక్షులు యల్ఎన్ కారుపోతుల వేణు,ప్రధాన కార్యదర్శి యల్ఎన్ కారుపోతుల వెంకటయ్య,ఉపాధ్యక్షులు యల్ఎన్ జంపాల అంజయ్యలు పాల్గొని లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ ఆధ్వర్యంలో,,ఉపాధ్యాయులను శాలువాలతో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఎల్ఎన్ దొంతమల్ల గణేష్, యల్ఎన్ మాదాసు హరీష్,యల్ఎన్ నారగాని ప్రభాకర్,యల్ఎన్ పన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**భూపాలపల్లి,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లి తండ్రులు పిల్లలకు జన్మను మాత్రమే ఇస్తారు,కాని గురువులు ఆ జన్మకు జ్ఞానం నేర్పి జీవితానికి ఒక పూలబాట వేస్తారు అని అన్నాడు.డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజున ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జరుపుకుంటారని తెలియచేసారు.పిల్లలు, ఉపాధ్యాయులు,గురువుల గొప్పతనాన్ని తెలిపే పాటలు,ఉపన్యాసాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి,సారంగపాణి, బాలరాజు,దేవేంద్ర,ఇందిర,భాస్కర్,నజీముద్దీన్, రాజబాపు,పావని తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన మహోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:** గణపతి నిమజ్జన మహోత్సవాన్ని శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలనీ మంచిర్యాల,జైపూర్ ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డు లోని అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా, శాంతి యుత మార్గం లో నిర్వహించుకోవాలని అన్నారు ఐక్యత తో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జనమహోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం డైరెక్టర్ లు, స్థానిక సీఐ ,ఎస్సై, లు పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ దరావత్ సురేష్ నాయక్

◆ కొడకండ్ల మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్




**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 04:** జనగామ జిల్లా రానున్న రెండు రోజుల్లో కొడకండ్ల మండలానికి మరో 37వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా కొడకండ్ల మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ...కొడకండ్ల మండలానికి ఈ వర్షాకాలంలో 950 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందజేశామని,గత వర్షాకాలంలో 920 మెట్రిక్ టన్నుల యూరియామాత్రమే వినియోగమైందని,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ద్వారా 40 టన్నులు అదనంగా మంజూరు చేయించమన్నారు.ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురవడంతో రైతులకు అదనంగా 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని,శుక్ర,శని వారం నాటికి మరో 37వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి చేసుకోనున్నామని,బీఆర్ఎస్ మాయలో రైతులు పడకూడదన్నారు.బీఆర్ఎస్ అధికారం కోల్పోయి వెలవెలలాడుతోందని ,రైతులపై రాజకీయాలు చేస్తూ తప్పుడు ప్రకటనలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తూ కాలం గడుపుతుందని,అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చవిచూసిన టిఆర్ఎస్ అధికారం లేక కనీసం గ్రామపంచాయతీ ఎన్నికల్లో డిపాజిట్లు దక్కించుకోవడానికి సోషల్ మీడియాను వేదికగా చేసుకొని తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను మభ్యపెడుతుందని,ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్ భారత్ మధ్య యుద్ధం జరగడంతో చైనా నుంచి దిగుమతి కావాల్సిన యూరియా కొంత ఆలస్యం జరుగుతుందని,త్వరలో రాష్ట్రానికి సరిపడా యూరియా వస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మస్రం రవీందర్,జిల్లా కార్యదర్శి బిక్షపతి,ఏఎంసీ డైరెక్టర్లు దేశ గాని నాగరాజు, వనభోజ రమేష్,మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్,మహిళా అధ్యక్షురాలు అందె శ్రీవర్ష,మాజీ ఎంపీటీసీ అందె యాకయ్య,సీనియర్ నాయకులు నర్మేట ఉపేందర్,మసురం మనోహర్, పనస శ్రీనివాస్, ఎన్నో శ్రీనివాస్, వెంకట్ రామ్, సోమశేఖర్ కడారి శివరాములు, అందె మల్లేష్, సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పడకలకు అనుగుణంగా శానిటేషన్ ,పేషెంట్ కేర్ ,సెక్యూరిటీ గార్డ్ సిబ్బందిని నియమించాలి



**సిరిసిల్ల సెప్టెంబర్ 4 నవభూమి బ్యూరో:** ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డు సిబ్బందిని ఆసుపత్రిలో పడకలకు అనుగుణంగా నియమిస్తామని గతంలో అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నాలుగు రోజుల్లోపు సిబ్బందిని నియమించి పనిబారం తగ్గించాలని లేకుంటే సోమవారం రోజు నుండి విధులు బహిష్కరిస్తామని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్.. ప్రవీణ్ కుమార్ సార్ గారికి లెటర్ అందించి ఆసుపత్రి ముందు సిబ్బంది నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ గారు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో 330 పడకలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100 పడకులకు 45 మంది చొప్పున దాదాపు 150 మంది శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది పనిచేయవలసిన ఆసుపత్రిలో కేవలం 77 సగం మంది సిబ్బందితో మాత్రమే పని చేయించడం జరుగుతుందని దీనివలన సిబ్బందిపై అదనపు పని భారం పెరిగి అనారోగ్యాలకు గురవుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని గతంలోనే అధికారులకు పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించి పని భారం తగ్గించాలని %జ×ఖ% ఆధ్వర్యంలో అనేకసార్లు తెలియజేసిన సందర్భంగా కలెక్టర్ గారి తో మాట్లాడి సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీలు ఇస్తూ సిబ్బందిని నియమించడం లేదని మండిపడ్డారు.ఆసుపత్రిలో ప్రస్తుతం పని చేస్తున్న శాడిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డు సిబ్బంది రెట్టింపు పని చేస్తూ అనేక అవస్థలకు గురవుతున్నారని ఈరోజు సూపరిండెంట్ గారు వారం రోజుల వరకు అదనపు సిబ్బందిని నియమించి పని భారం తగ్గిస్తామని హామీ ఇచ్చారని వారు ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లోపు వెంటనే సిబ్బందిని నియమించి పని భారం తగ్గించాలని లేకుంటే హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ %జ×ఖ% ఆధ్వర్యంలో సిబ్బంది అందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన , పోరాటాలకు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగమణి , భాగ్య , లత , సుజాత , జయ , తిరుపతి , రవి , లావణ్య , లలిత , మమత , స్నేహ , రంగయ్య , రమ , పుష్పలత హాస్పిటల్ శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమ నాయకుడి ప్రస్థానం



**మహాముత్తారం సెప్టెంబర్03 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన లింగమల్ల సడవలిరావు ఉద్యమ ప్రస్థానం, రాజకీయ జీవితం అందరికీ ఆదర్శం. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సడవలి రావు 2001వ సంవత్సరంలో కెసిఆర్ పార్టీ స్థాపించినప్పటి నుండి 2014 వరకు తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటం చేశాడు. మహాముత్తారం మండలంలో తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటం చేసిన మొట్ట మొదటి వ్యక్తి లింగమల్ల సడవలిరావు, అందుకే ఈయనను మహాముత్తారం ప్రజలంతా టిఆర్ఎస్ సడవలి అని ముద్దుగా పిలుస్తారు. కులంతోనే బలమని జాతిని జాగృతం చేయడానికి 2003 సంవత్సరంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2006 సంవత్సరంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ ఆదేశాలతో మహాముత్తారం మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2020 లో మాల మహానాడు జిల్లా కన్వీనర్ గా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పెట్టిన ప్రతి భారీ బహిరంగ సభకు అనేక మంది ప్రజలను తరలించి సభను సక్సెస్ చేసినాడు. కరీంనగర్ సింహ గర్జన సభ, వరంగల్ విద్యార్థి పొలికేక, కోరుట్ల విజయభేరి, నల్గొండ, హైదరాబాద్, మెదక్, సిద్దిపేట, జనగాం జిల్లాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభలు సైతం విజయవంతం కావడంలో లింగమల సడవల్లి రావు మంథని నియోజకవర్గం నుండి తన వంతు పాత్ర పోషించాడు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకుల ప్రశంసలు పొందాడు. తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ పిలుపుతో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి పోలీసుల చేతిలో లాటి దెబ్బలు తిని అరెస్టై కేసులయి జైలు పాలయ్యాడు. 2009వ సంవత్సరంలో కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసినప్పుడు అతనికి మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల కార్యాచరణ ప్రకటించటంతో పోలీసులు ముందస్తుగా అతనిని అరెస్టు చేసి కస్టడీలో ఉంచుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేశాడు. ప్రతి ఉద్యమంలో జనాలను సమీకరించి పాల్గొన్న నాయకుడు సడవలి రావు. చివరికి 2014 జూన్02వ తేదిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తను కష్టపడ్డ ఫలితాన్ని కళ్ళారా చూసి ఆనంద భాష్పాలతో మహాముత్తారంలో తెలంగాణ జెండా ఎగురవేశాడు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో మార్పులు చేర్పులు జరగడంతో గుర్తింపు ఇవ్వడం లేదని కొద్ది రోజులు మౌనంగా ఉండి రాజకీయాలకు దూరంగా ఉన్నాడు. వ్యవసాయం పనిచేసుకుంటూ ఫెర్టిలైజర్ షాప్ నడుపుకుంటూ కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం లింగమల్ల సడవలి రావు బిజెపి పార్టీలో కొనసాగుతున్నారు.

# యూరియా కష్టాలు తీరేదెప్పుడో?



**మంచిర్యాల, నవభూమి:** జిల్లాలో యూరియా కోసం నిరసనలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట యూరియా ఇవ్వాలంటూ రైతులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. వానాకాలం సీజన్‌లో వరిసాగుకు సరిపడా నిల్వలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అధికారులు చెబుతున్న ప్రకారం జిల్లాలో సాగుకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంటే రైతులు నిరసనలబాట ఎందుకు పడుతున్నారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. వ్యవసాయశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో యాసంగి సీజన్‌లో యూరియా కొరత తలెత్తలేదు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేటు మార్కెట్‌లోనూ యూరియా నిల్వలు సరిపడా అందుబాటులో ఉండటంతో ఎక్కడ కూడా రైతులు నిరసనలు తెలిపిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే వానాకాలం సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ సాగు ప్రణాళిక రూపొందించినప్పటికీ యూరియా కొరతతో ఆందోళనలు సాగుతుండటం గమనార్హం.జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో సాగు...2024-25 వానాకాలం సీజన్‌కు సంబంధించి జిల్లాలో మూడు లక్షల 18వేల 788 ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేస్తున్నారు ఎరువుల అవసరం ఇలా..వానాకాలం సీజన్‌కు సంబంధించి పంట సాగు కోసం 28,506 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, 9,082 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,740 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ, 2,245 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 36,500 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ అవసరం ఉంటుంది. ఇప్పటి వరకు 20,222 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరింది. బుధవారం నాటికి మరో 263 మెట్రిక్ టన్నులు జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలు, డీలర్ల వద్ద అందుబాటులో ఉంది. ఇంకా ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మరో 2,995 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండనుంది. విడతల వారీగా జిల్లాకు యూరియా సరఫరా అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.సకాలంలో సరఫరా కాకపోవడంతోనే...జిల్లాలోని వానాకాలం సాగుకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ సకాలంలో అందకపోవడంతోనే రైతులు ఆందోళనబాట పడుతున్నట్లు తెలుస్తోంది. స్టాకు వచ్చినప్పుడల్లా ఒకటి, రెండు బస్తాల చొప్పున అందిస్తుండటంతో ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద రైతులు బారులు తీరుతున్నారు. క్యూ లైన్లలో నిలబడే ఓపికలేక తమకు బదులు చెప్పులను ఉంచుతున్నారు. అలా తమ వంతు వచ్చే వరకు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఓపిక నశించి రోడ్లపైకి చేరి ఆందోళనలకు దిగుతున్నారు. వానాకాలం సాగుకు అవసరమైన యూరియా మొత్తం ఒక్కసారే సరఫరా చేస్తే పలుమార్లు సెంటర్లకు వెళ్లి గంటల తరబడి నిరీక్షించే అవసరం వచ్చేది కాదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

# పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి



**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గురువారం రోజున జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య పర్యటించి కాటారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలోని అన్ని వీధుల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించాడు.ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# 25వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు




**రామగిరి, సెప్టెంబర్ 04 (నవభూమి న్యూస్):** సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ దాన పక్షోత్సవాలు ఎంవిటిసి ఏపీఏ నందు జరిగాయి ఈ సందర్భంగా ఎంవీటీసీలో శిక్షణార్థులైన కంపెనీ,కాంట్రాక్టు ఎంప్లాయిస్ మరియు గ్రాడ్యుయేట్ ట్రైనీ అప్రెంటిష్ వారికి అవయవ దానం మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రమేష్ మరియు ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అవయవ దానం మరియు దేహదానం మీద సవివరంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా విటీసి మేనేజర్ సుజిత్ మాట్లాడుతూ అవయవ దానం చేయడం ద్వారా అవయ లోపం ఉన్నవారికి పునర్జన్మ నివ్వడం జరుగుతుంది అదేవిధంగా చనిపోయిన తర్వాత కూడా మన అవయవాలతోటి బతికున్నట్టుగా కూడా భావించడం జరుగుతుంది. అదేవిధంగా దానం చేసిన వారి కళ్ళు సజీవంగా మరొకతరం ఈ ప్రపంచాన్ని చూడగలుగుతుంది మనము మనతోపాటు పక్కవారిని కూడా చైతన్యపరిచి అవయవాలు మట్టిలో కలిసిపోకుండా దానం చేసే విధంగా చైతన్యపరచాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణార్థులు ముందుకు వచ్చి మేము కూడా నేత్రదానం కొరకు కార్డు రాసిస్తామని ముందుకు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏటిఓ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి సాంబయ్య, మార్త వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలి



**రామగిరి,సెప్టెంబర్ 04 (నవభూమి న్యూస్):** గణేష్ నిమజ్జనం సమయంలో పూర్తిస్థాయిలో జాగ్రత్తలు పాటించాలి అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎస్సై కొట్టే ప్రసాద్, ఎంపీడీవో గంగాల లలిత అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ ను పరిశీలించారు.శుక్రవారం నిమజ్జనం సందర్భంగా రిజర్వాయర్ను పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా జాగ్రత్తగా నిమజ్జనం చేయాలని అన్నారు. గజ ఈతగాళ్లు ఎప్పటికప్పుడు పహరా ఉండాలని వేరే వ్యక్తులను కాకుండా గజ ఈతగాళ్లే నిమజ్జనం చేయాలని అన్నారు. నిమజ్జనానికి తెచ్చే వాహనాలను సీరియల్ ప్రకారంగా ఒకదాని వెంట మరొకటి పంపించాలని పేర్కొన్నారు. అలాగే రాత్రివేళ పెద్దలైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. చిన్నపిల్లలను దూరంగా ఉంచాలని రిజర్వాయర్ లో నీరు ఎక్కువగా ఉండటం వల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వారి వెంట ఎన్ పి డి సి ఎల్ ఏ ఈ అశోక్ కుమార్, ఆర్ ఐ స్రవంతి, ఇన్చార్జి ఎంపీఓ అల్వాల మారుతి,గ్రామ కార్యదర్శి బచ్చుల ప్రసాద్, కారోబార్ భీమరాజు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఏలువక సతీష్, ఎలక్ట్రిషన్ పిడుగు శంకర్ తదితరులు ఉన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు వెంకట రాజయ్య

**వీపనగండ్ల సెప్టెంబర్ 5 నవభూమి:** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో వెంకటేష్ ఆహ్వాన మేరకు తన కుమారుడిని పుట్టినరోజు వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య గ్రామ నాయకులు పాల్గొన్నారు. కల్వరాల గ్రామంలో వెంకటేష్ ఆహ్వానం మేరకు తన కుమారుడు పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రాజయ్య పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తన కుమారుని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తకోట భాస్కర్, సురేష్, బాల్ శేషు,సాయిరాం,స్వామి, నాగేంద్ర,వెంకటయ్య, మురళి,రంగస్వామి,శివుడు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# మునిసిపల్ కార్మికుల ఆరోగ్య పరిరక్షణకే వైద్య శిబిరం



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 4:–** మునిసిపల్ కార్మికుల ముఖ్యంగా పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకే వైద్య శిబిరమని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మునిసిపల్ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న సేవలకు ఆరోగ్య పరిరక్షణ బాధ్యత ఉండటంతో శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ముఖ్య అతిధి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద కుటుంబ పెద్ద మరణించినట్లయితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఒకేసారి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే విధంగా ఈ పథకం తీసుకురావడం జరిగిందని, జిల్లాలో 2017 ఏప్రిల్ 1 నుండి కుటుంబ పెద్ద మగ లేదా ఆడ ఎవరు మరణించినా మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు, అవసర పత్రాలన్నింటిని గతంతో పోలిస్తే లక్షన్నరకుపైగా జనాభా చేరుకుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందిని పెంచాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ప్రత్యేక అధికారి ఎం.నారాయణ్ అమిత్, తహసీల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ వైద్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా విఘ్నేశ్వరుడికి లక్ష పుష్పార్చన



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 4:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రాంనగర్ కాలనీలోని ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా. గురువారం వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని గణపతి హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులచే ప్రత్యేకంగా విఘ్నేశ్వర స్వామికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం వేళ స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నగరపురవీధులకుండా ఊరేగిస్తూ నిమజ్జన శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవఅధ్యక్షులు గంజి బాలరాజు, అధ్యక్షులు కటిక శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి తంతరపల్లి వినోద్, సహాయ కార్యదర్శి జ్ఞానేశ్వర్, సంస్కృతిక కార్యదర్శి శ్రవణ్, సభ్యులు సాయికుమార్ జగదీష్, గిరి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం పడిగాపులు రైతన్నల కష్టాలు తీరేది ఎన్నడు? యూరియా సరిపడా అందేది ఎప్పుడు?



**హుజూర్‌నగర్ నవభూమి:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం లోని పరపతి సంఘం వద్ద రైతులు యూరియా కోసం పడిగాపులు గ్రామానికి యూరియా లోడ్ వస్తుందని తెలియడంతో పరపతి సంఘం వద్ద గురువారం తెల్లవారక ముందే రైతులు యూరియా కేంద్రం వద్ద పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు ఉదయం లారీ లోడ్ వచ్చేసరికి వందల సంఖ్యలో రైతులంతా గోదం తాళం తీయకముందే ఉన్నారు క్యూలైన్లో కొందరు చెప్పులు పెట్టారు సరిపడా యూరియా వచ్చిందో రాలేదో అని పంపిణీ సమయంలో రైతులు తమ పనులను వదులుకొని మరి యూరియా కోసం వేచి ఉంటున్నారు ప్రభుత్వం రైతుల కోసం యూరియాను తెప్పించాలని రైతులు కోరుతున్నారు.

## చౌక ధరల దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 4:–** మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్, వేములపల్లి మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతన చౌకధరల దుకాణాలను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ గురువారం ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రేషన్ డీలర్స్ బాధ్యత అనేది ఒక సామజిక సేవ లాంటిదని బాధ్యతతో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం ప్రతీ లబ్ధిదారుడికి చేరేవిధంగా కృషి చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన కొద్దీ కాలంలోనే పేద ప్రజల కోసం 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్ళు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజా ప్రభుత్వంగా పేద ప్రజల మన్ననలు పొందుతుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కైలాబ్ నాయక్, మాలి కాంతరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాతూరి ప్రసాద్, కొమ్మనా నాగలక్ష్మి, పాతూరి శరత్, నాగునాయక్, బిఎల్ఆర్. బ్రదర్స్ పాల్గొన్నారు..





## గణేశునికి భక్తి శ్రద్ధలతో మహిళల ప్రత్యేక పూజలు



**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి గ్రామంలో గల బృందావన్ కాంప్లెక్స్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా తొమ్మిదవ రోజున గణపతి మండపం వద్ద అర్చకుడు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఆద్వర్యంలో భక్తులు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు, కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు.సాయంత్రం అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని గణపతి మండపం వద్ద స్వామి వారికి మంగళ హారతులు పోటా పోటీగా పడుతూ,స్వామి వారికి వేడుకున్నారు. పూజ అనంతరం పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గుడివాడ విగ్నేశ్వరున్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 04:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ విఘ్నేశ్వేరా కమిటీ ఆధ్వర్యంలో,,గత కొద్ది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య వివిధ రకాల పూజలతో అలంకరణలతో పూజలు అందుకుంటున్న అతి మహిమాన్వితమైన మహిమగల నమ్మి కొలిచిన భక్తుల పాలిటీ కొంగుబంగారంలా కోర్కెలు తీరుస్తున్న శ్రీ గుడివాడ విగ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల భాగంగా, మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతి రెడ్డి గురువారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తొర్రుర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమండ్ల నరేందర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటు ధరలో మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలు పొందాలి

**మిర్యాలగూడ నవభూమి.సెప్టెంబర్ 4:–** ప్రభాతవార్త అందుబాటు ధరలో అధునాతన వైద్య సౌకర్యాలు అందజేసి, ప్రజల ఆదరాభిమానాలు మన్నన పొందాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పి. రమాదేవి యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల వైద్యురాలుగా పేరొందిన డాక్టర్ రమాదేవి యాదవ్ ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఉత్తమ వైద్యురాలిగా ఇటీవల అవార్డు తీసుకోవడం అభినందనీయమన్నారు. రమాదేవి ఆధ్వర్యంలో గైనిక్ సమస్యలే కాకుండా, మరిన్ని వ్యాధులకు వైద్య సౌకర్యాలు అందించేందుకు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు హర్షణీయమన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ వైద్యరంగంలో మిర్యాలగూడ ఎంతో అభివృద్ధి చెందుతుందని, హైదరాబాద్ విజయవాడ నగరాలకు వెళ్లే అవసరం లేకుండా అధునాతన వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావటం మంచి పరిణామమన్నారు. నియోజకవర్గంలో గిరిజనులు, పేదవారు ఎక్కువగా ఉన్నారని సరాసమైన ధరలలో వైద్య సేవలు అందించి అందరి అభిమానాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, ఎం సి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, పగిడి రామలింగయ్య యాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఆస్పత్రి ఎండి బట్టు వెంకటేశ్వర్లు యాదవ్,పాక రాజశేఖర్ యాదవ్. శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.





## శ్రీనివాస్ నగర్ పంచాయతిని సందర్శించిన ఉత్తర్ ప్రదేశ్ అధికారులు







**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 4:–**బాలల స్నేహ పూర్వ గ్రామ పంచాయతీ థీమ్ అంశంపై ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పంచాయతీ రాజ్ శాఖ ప్రజా ప్రతినిధులు, అధికారుల టీమ్, టీజీఐఆర్డి ఫ్యాకల్టీ శ్రీనివాస్ నగర్ గ్రామ పంచాయతీలోని గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడీ కేంద్రం, పల్లె ప్రకృతివనం, కంపోస్ట్ షెడ్ ను, వైకుంఠదామాన్ని సందర్శించారు. బాలల స్నేహ పూర్వ గ్రామపంచాయతీ థీమ్ విభాగంలో 2021-22 సంవత్సరానికి రాష్ట్ర స్థాయి లో బహుమతి గెలుచుకునుటకు గ్రామ పంచాయతీ లో చేసిన లక్ష్య సాధన పనులగురించి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు మండల ప్రత్యేక అధికారిడాక్టర్ జె. వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ మిర్యాలగూడ, ఎంపీఓ ఎం. రమేష్ మిర్యాలగూడ, ఏపీఓ కళావతి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ శాఖల అధికారులు, మాజీ సర్పంచ్ బి. వెంకటరమణ చౌదరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వానంద యూత్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు



**సిరిసిల్ల సెప్టెంబర్ 4 నవభూమి బ్యూరో:** సిరిసిల్ల పట్టణం లోని బీ వై నగర్ లో విశ్వానంద యూత్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల %ూా% మహేష్ బి గితే హాజరైనరని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల విశ్వహిందూ పరిషద్ జిల్లా అధ్యక్షులు చేపూరి పట్టణ అధ్యక్షులు గుంటుకు పురుషోత్తం పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించి స్వయంగా వడ్డించిన కలెక్టర్



**సిరిసిల్ల సెప్టెంబర్ 4 నవభూమి బ్యూరో:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల అదుపు, శాంతిభద్రతల పరిరక్షణ



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 4:–**మిర్యాలగూడ పట్టణంలో నేరాల అదుపు, శాంతి భద్రతలు కాపాడేందుకు పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శరత్ చంద్ర పవార్, జిల్లా అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వ్యాపారులు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు రూ.10 లక్షల చెక్కును కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ లో శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన వ్యాపారులకు పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఎస్పీ పవార్ మాట్లాడుతూ పట్టణంలో పలు ప్రధాన కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటామన్నారు. ఎవరైనా అసంఘిక కార్యకలాపాలకు, ఎలాంటి నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు సోమనర్సయ్య, నాగభూషణరావు, పిఎన్డి ప్రసాద్, ఎస్ఐలు బి. రాంబాబు, అమ్రీన్, ఎఎస్ఐ చంద్రయ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి శ్రీనివాస్, పాతూరి శరత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర: నేరేడుచర్ల గణేష్ లడ్డూ వేలం పాట 1,15,116 /-



**నేరేడుచర్ల సెప్టెంబర్ 04 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పట్టణంలో వినాయక చవితి సందర్భంగా శ్రీ వరసిద్ధి గణపతి కమిటీ ఆధ్వర్యంలో ఆర్కే కాంప్లెక్స్ దగ్గర ఏర్పాటు చేసిన తాపేశ్వరం నుంచి తీసుకొచ్చిన 18 కేజీల లడ్డును శ్రీ సాయి స్టీల్ ఐత సుమంత్ ఒక లక్ష పదిహేను వేల నూట పదహారు రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. దేవుడి హుండీ 11,116 బొత్తల పాలెం సుధీర్ దక్కించుకున్నారు. దేవుని వస్త్రాలు రాచకొండ రాజుకుమార్ 4116 దక్కించుకున్నారు.మొదటి కొబ్బరికాయ 5116 కలశం 5116 రూపాయలకు దాన్యం వ్యాపారి పీవీటీ వేలంలో దక్కించుకున్నారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఊరు వాడ అంతా తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులు గురువారం అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించారు. ఊరువాడ ఒక్కటై అంగరంగ వైభవంగా మేళా తాళాలతో, కోలాటాలతో బాణాసంచ పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఖమ్మం మిమిక్రీ ఆర్టిస్ట్ రమేష్ మిమిక్రీ ఆకట్టుకుంది. నేరేడుచర్ల ఘంటసాల దొంతగాని వెంకటేశ్వర్లు గౌడ్ అద్భుతమైన గానంతో పాడిన భక్తి పాటలు అలరించాయి. వేలంపాటలో దక్కించుకున్న వారికి స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ చేతుల మీదుగా వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జితేందర్ రెడ్డి, నాగండ్ల వెంకటేశ్వరరావు, రాచకొండ దినేష్ నాగేందర్ మల్లేశ్వరరావు, భోగాల వెంకటరెడ్డి, వెంగళరావు, మాదూరి వెంకటేశ్వర్లు, అయిత సుమంత్, నా గండ్ల శ్రీధర్, తిరుమల కిరాణం వెంకటరత్నం, అయ్యప్ప మొబైల్స్ నాగరాజు, బన్నీ కిషోర్ తదితరులు పాల్గొన్నార.

## డ్రైఫ్రూట్స్ షాప్‌ను ప్రారంభించిన దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,సెప్టెంబర్ 4 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో గురువారం రోజున గారెపల్లి గ్రామానికి చెందిన దొంగిరి రవి నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై ఫ్రూట్స్ షాప్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించాడు.ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ నూతన వ్యాపార రంగంలో అడుగు పెడుతున్న యాజమాన్యానికి వ్యాపారం సమృద్ధి గా నడవాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియ జేశాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించి స్వయంగా వడ్డించిన కలెక్టర్

**సిరిసిల్ల సెప్టెంబర్ 4 నవభూమి బ్యూరో:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



